కలెక్టరేట్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

జగిత్యాల: అంగడిబజార్‌లో బతుకమ్మ వేడుకల్లో భాగంగా కోలాటం ఆడుతున్న మహిళలు

కోరుట్ల: బతుకమ్మతో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, మహిళా కౌన్సిలర్లు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

- జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు
- ఆడిపాడిన మహిళా అధికారులు, ఉద్యోగులు

జగిత్యాల/కలెక్టరేట్/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/కొడిమ్యాల, అక్టోబర్ 8: జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్‌లో గల సీతారామ కల్యాణ వేదిక సమీపంలో మంగళవారం పద్మశాలీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మహా బతుకమ్మ వేడుకలు ఘనంగానిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలో పూలను పూజించడం గొప్ప సంస్కృతి అని అన్నారు. వేడుకల్లో అదనపు ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రఘుచందర్, రవీంద్రకుమార్, ఏవో శశికళ, వేణుగోపాల్‌కృష్ణారెడ్డి, కిరణ్, రామకృష్ణ, వేణు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మెట్‌పల్లి మండలం వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వేడుకలకు హాజరై బతుకమ్మ ఆడారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రౌండ్‌లో మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, కమిషనర్ తిరుపతి, మహిళా కౌన్సిలర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

కొడిమ్యాల: బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

కొడుకులపై తల్లి ఫిర్యాదు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 8: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన బొల్లారపు నర్సమ్మకు ఐదుగురు కొడుకులున్నారు. అనారోగ్యంతో బాధపడుతుండగా వారు పట్టించుకోకపోవడంతో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్‌కు ఫిర్యాదు చేసింది. దీంతో వయో వృద్ధుల రక్షణ చట్టం కింద ఐదుగురు కొడుకులపై కేసు నమోదు చేశారు. ఇక్కడ సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా సభ్యులు హరి అశోక్‌కుమార్, గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాశ్, కండ్లె గంగాధర్, చంద్రమౌళి తదితరులున్నారు.

నేడు బీసీల సత్యాగ్రహ దీక్ష

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 8: పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు బీసీల సత్యాగ్రహ దీక్ష నిర్వహించనున్నట్లు సన్నాహక కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్రంలో బీసీల కుల గణన తక్షణమే చేపట్టాలని, 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, మేమెంతో మాకు అంత అనే నినాదంతో సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ దీక్షలో మండలంలోని తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, సబ్బండ బీసీ వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

పెగడపల్లి: రాములపల్లిలోని దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల టౌన్/మారుతీనగర్/ సారంగాపూర్/ మేడిపల్లి/కోరుట్ల/కోరుట్ల రూరల్/ మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి/ధర్మపురి, అక్టోబర్ 8: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో దుర్గామాత మంగళవారం కాత్యాయిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితుడు విధుమౌళి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపం వద్ద మహిళలు తులసీ పూజలు నిర్వహించగా, చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చైతన్యనగర్‌లోని శివశక్తి నవ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. పటేల్ యువసేన ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాతను గాజులతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో త్రిశక్తి ఆలయ కమిటీ సభ్యులు, భవానీ దీక్షాపరులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, హనుమాన్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ, దుర్గామాత మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ మండపాల్లో అమ్మవారికి కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీర్‌పూర్‌లోని లక్ష్మీనర్సింహ స్వామి, పెంబట్లలోని దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయాల్లో అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భీమారం మండలం గోవిందారం గ్రామంలో గోల్డెన్, హిందువాహిని యూత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ మండపంలో మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్ మహిళలను అమ్మ వారి ప్రతి రూపాలుగా భావించి పూజలు చేశారు. పూలు, గాజులు, చీరలు అందజేశారు. పసునూర్, కమ్మరిపేట గ్రామాల్లో కాంగ్రెస్ మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతు లచ్చనాయక్, పిట్టల లక్ష్మి, రాజిరెడ్డి, నాయకులు లింగమూర్తి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, అజయ్, గంగాధర్, తిరుపతి, రమేశ్, సురేశ్, మధు, రాజశేఖర్, మల్లారెడ్డి, మహేశ్, గంగారెడ్డి, విజయ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని వేంకటేశ్వరస్వామి, భక్తమార్కండేయ, అయ్యప్ప జ్ఞానసరస్వతీ మాత, అష్టలక్ష్మి, త్రిశక్తి ఆలయాల్లో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన చేశారు. శ్రీదేవి, భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామి పొన్న చెట్టు వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. అయ్యప్ప జ్ఞాన సరస్వతీమాత ఆలయంలో అమ్మవారు శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్లలోని కచీర్ వద్ద గల దుర్గాదేవీ మండపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. జగ్గసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లోని దుర్గామాత మండపాల్లో కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల, పెగడపల్లి మండలాల్లోని దుర్గాదేవీ మండపాల్లో కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెగడపల్లి మండలంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు బుర్ర రాములుగౌడ్, మహేందర్, శ్రీనివాస్, జలపతి, రాజ్‌కుమార్, మారుతి, ఉమారాణి తదితరులున్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయం రామలింగేశ్వరాలయంలోని శారదాదేవీ మండపంలో అమ్మవారికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, అమ్మవారు కాత్యాయని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ, పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, రాజగోపాల్‌శర్మ, అర్చకులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని న్యూటీటీడీ కల్యాణ మండపంలో నవదుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ, నారంబట్ల ప్రశాంత్, జన్మంచి వంశీ, బాలకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, జగిత్యాల పట్టణంలోని అష్టలక్ష్మీ ఆలయ ఆవరణలో కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. అలాగే, అమ్మవారికి గాజులతో అలంకరణ చేయగా, భక్తులు దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజల ఆహ్లాదం కోసం పార్కు ఏర్పాటు

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

తిప్పన్నపేటలో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, తదితరులు

జగిత్యాల, అక్టోబర్ 8: ప్రజల ఆహ్లాదం కోసం అర్బన్ పార్కు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంబారీపేట్ అడవిలో నగర్ వన్ యోజనలో భాగంగా రూ.2 కోట్లతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. అంబారీపేట్‌లో టీటీడీ భజన మందిర నిర్మాణానికి నిధులు మంజూరు కాగా స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, అడవిలో చెరువు ఏర్పాటు చేసి, వేసవిలో సైతం నీళ్లు ఉండేలా సోలార్ బోర్, పంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడవిలో ఏర్పాటు చేసిన వాచ్‌టవర్ పైకి వెళ్తే జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు చుట్టూ గ్రామాలు కనిపిస్తూ కనువిందు చేస్తాయన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ రవిప్రసాద్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో వాసవి, ఎఫ్ఆర్వో పద్మారావు, డీఆర్వో అరుణ్, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, గొడిసెల గంగాధర్, బోనగిరి నారాయణ, కరుణాకర్, తక్కురి మల్లేశ్, శంకరయ్య, గంగారెడ్డి, బక్కన్న, ఆది మల్లేశ్, వెంకన్న, తిరుపతి, లక్ష్మణ్, రమేశ్, వెంకటేశ్, కార్యదర్శి రమేశ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని గోవింద్‌పల్లిలో గల నవదుర్గానగర్‌లో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కౌన్సిలర్లు కొలగాని ప్రేమలత, కూసరి అనిల్, సుమన్‌రావు, అడువాల లక్ష్మణ్, నాయకులు తదితరులున్నారు.

పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు

పల్లె దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా తిప్పన్నపేట గ్రామంలో రూ.20 లక్షలతో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో సైతం నాణ్యమైన వైద్యసేవలందించాలన్నదే సర్కార్ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, మాస్టర్ ప్లాన్ విషయంలో ఎలాంటి అపోహలు వద్దని, రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ములాసపు లక్ష్మి, మాజీ సర్పంచ్ జయ-రాజలింగం, రౌతు గంగాధర్, డీఈ మిలింద్, ఎంపీవో వాసవి, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, నాయకులు బాలముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, బోనగిరి నారాయణ, వజ్రమ్మ, గడ్డం నారాయణ రెడ్డి, గొడిసెల గంగాధర్, ములాసపు మహేశ్, శేఖర్, సద్దాం, రవి, యోహాన్, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వెల్గటూర్, అక్టోబర్ 8: ఎండపెల్లి మండలం రాజారాంపల్లిలోని ఎస్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి అధికారులతో మంగళవారం బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఆర్డీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో పులి మధుసూదన్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కోరుట్ల, అక్టోబర్ 8: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో ఆరెల్లి కిశోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం స్థానిక గాంధీరోడ్డులో రంజిత్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, హాజరై వడ్డన చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్, సత్యనారాయణ, విజయ్, శ్రీనివాస్, సాయి గణేశ్, రాజ్‌కిషన్, భాస్కర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

పెగడపల్లి, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో మంగళవారం 1992-93 పదో బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాదారపు శ్రీధర్‌రావు, కొత్తపల్లి శ్రీనివాస్, బైర మల్లేశం, మధుచారి, రాజేశం, రాజేశ్, బీరయ్య, సంజీవరెడ్డి, విద్యాసాగర్, మేరుగు ప్రదీప్, చెంద్రయ్య, శంకర్, లింగారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, తిరుపతి రావు, జగదీశ్, నాగేశ్వర్‌రావు, స్వర్ణలత, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా కుశనపెల్లి రాజేందర్

వెల్గటూర్, అక్టోబర్ 8: సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా కుశనపెల్లి రాజేందర్‌ను నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగర్ల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు రాజేందర్‌కు నియామక పత్రం అందజేశారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

కథలాపూర్, అక్టోబర్ 8: బొమ్మెన గ్రామంలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు పిడుగు ఆనంద్‌రెడ్డి, బాపురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, స్వామి, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన

కొడిమ్యాల, అక్టోబర్ 8: మండలంలో బతుకమ్మ, దసరా పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన 5 హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీవర్ధన్, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, ముత్యం శంకర్, చంద్రమోహన్‌రెడ్డి, రాజేందర్, స్వామి, రాజు, జనార్దన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఏజీపీగా రాజేశ్‌ఖన్నా

కోరుట్ల, అక్టోబర్ 8: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది గోనె రాజేశ్‌ఖన్నాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ కృష్ణారావు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, లీగల్ ఇన్‌చార్జి కస్తూరి రమేశ్, మండలాధ్యక్షుడు కొంతం రాజంకు రాజేశ్‌ఖన్నా కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, అక్టోబర్ 8: జగిత్యాల రూరల్ మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు తల్లి లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ కూసరి అనిల్, దేవయ్య, సుమన్‌రావు, తదితరులున్నారు.

ఒకరి అదృశ్యం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 8: మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన ఆరె నాగరాజు సోమవారం సాయంత్రం అదృశ్యమైనట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కాగా, నాగరాజు ద్విచక్ర వాహనం నాగులపేట శివారులోని ఎస్ఆర్ఎస్‌పీ కాలువ వద్ద ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. నాగరాజు భార్య సుజాత ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కొడిమ్యాల, అక్టోబర్ 8: మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన గోలి సదానందం(48) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సదానందం కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 6న కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం వచ్చే సరికి ఇంట్లో దూలానికి ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడు. సదానందం భార్య తార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

మల్యాల, అక్టోబర్ 8: కొండగట్టుకు వచ్చే భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేశ్‌కుమార్ ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. మల్యాల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన పలువురు ట్రాన్స్‌జెండర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మొదటి హెచ్చరికగా కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

మల్లాపూర్, అక్టోబర్ 8: సిరిపూర్ సహకార సంఘంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం అధ్యక్షుడు బద్దం అంజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ కార్యాలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. దీక్షా శిబిరం వద్ద పాలకవర్గ సభ్యులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, తాము దీక్ష చేస్తున్న సమయంలో డీసీవో తమపై కక్ష పూరితంగా వ్యవహరించి సర్ చార్జీ నోటీసులు అందించారని ఆరోపించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సహకార సంఘంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇక్కడ సంఘం వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చింతకింది నర్సయ్య వర్ధంతి

మేడిపల్లి, అక్టోబర్ 8: కొండాపూర్ మాజీ సర్పంచ్, సీపీఐ నాయకుడు చింతకింది నర్సయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. నర్సయ్య విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతకింది చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, సీపీఐ నాయకులు మొనుగూరి హన్మంతు, భూమయ్య, ఎదులాపురం గంగరాజు, అడ్లగట్ట గణేశ్, అడ్లగట్ట రాజేందర్, అల్లె రాజేశ్, కర్రె గంగారాం, చింతకింది తుక్కారం, రాంపెల్లి రవీందర్, ఇట్టె జనార్ధన్, ఇట్టె శివ, గంగాధర్, సత్యం, గంగన్న, నారాయణ, శ్రీను, ఎండీ మహ్మద్, లక్ష్మణ్, గంగనర్సయ్య, రాములు, దేవదాసు, మల్లేశం, రాజయ్య, రాములు, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం నియామకంపై హర్షం

భూపతిరావు

రమేశ్

రాయికల్/జగిత్యాలరూరల్, అక్టోబర్ 8: పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పొన్నం రమేశ్ గౌడ్, బొమ్మకంటి రవికుమార్, చీటి భూపతిరావు, కార్యదర్శులుగా గాజెంగి రాజేశం, లక్కాడి రాజిరెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్ రావు, అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. వీరి నియామకం పట్ల సంఘం జగిత్యాల రూరల్, రాయికల్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, విజయ్‌కుమార్, అంతడుపుల గంగరాజం, రాపర్తి నర్సయ్య, కార్యదర్శి బాపు రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేని మల్లారెడ్డి, కార్యదర్శి దొంతి సతీశ్, కడకుంట్ల అభయ్ రాజ్, ఊషకోల రాము, సిలివేరి రమేశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఫ్లోరైడ్ రహిత నీరందించాలి

రాయికల్, అక్టోబర్ 8: ప్రజలకు ఫ్లోరైడ్ రహిత తాగు నీరందించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. చెర్లకొండాపూర్ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. మంచినీటి బావి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాయకులు రమేశ్, రాజేందర్, ఆకుల రమేశ్, బాలరాజు, బాలయ్య, లక్ష్మీనారాయణ, సుదర్శన్, నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సర్కారు లక్ష్యం

క్యాంటీన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య

కోరుట్ల, అక్టోబర్ 8: మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. జిల్లాలోనే మొదటి క్యాంటీన్ కోరుట్లలో ప్రారంభించడం ఆనందంగా ఉందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. మున్సిపల్ ఉపాధ్యక్షుడు పవన్, కమిషనర్ తిరుపతి, మెప్మా ఏవో శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, ఆర్పీలు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, అక్టోబర్ 8: పట్టణంలో బుధవారం సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సనాతన ధర్మ పరిరక్షణ ర్యాలీలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పరిరక్షణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ర్యాలీకి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం వారు ఆవిష్కరించారు. ఇక్కడ నాయకులు రామారావు, జగన్, అమర్‌నాథ్, శివ, తదితరులున్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

జగిత్యాల, అక్టోబర్ 8: జిల్లా కేంద్రంలోని టీ